## 28

# క్రొత్త దంపతులకు పాఠాలు

## (7:1-6)

"పరిశుద్ధపరచబడుట" అనే మన పఠనాన్ని కొనసాగిస్తున్నాం: దేవునిచే ప్రత్యేకంగా ఉంచబడి, నూతన అంతస్థుతో పొందిక కలిగియుండునట్లు జీవించడం. తన సందేశం గ్రాహ్యమగునట్లు చేయడానికి రోమా 6లో పౌలు రెండు సాదృశ్యాలను ఉపయోగించాడు: మీరు పాపము విషయమై మృతులైతిరి (ఆలాగు ప్రవర్తించండి); దేవునికి బానిసలైయున్నారు (ఆలాగు జీవించండి). రోమా 7లో, పౌలు మూడవ సాదృశ్యాన్ని ఉపయోగించాడు: మీరు క్రీస్తుకు వివాహం చేయబడ్డారు (4 వచనం; KJV చూడు) (గనుక అలా ప్రవర్తించండి). రోమా 7లోని తొలి 6 వచనాలు యిలా ఉన్నాయి:

> సహోదరులారా, మనుష్యుడు బ్రదికినంతకాలమే ధర్మశాస్త్రమతనిమీద ప్రభుత్వము చేయుచున్నదని మీకు తెలియదా? ధర్మశాస్త్రము ఎరిగిన మీతో మాట లాడుచున్నాను. భర్తగల స్త్రీ, భర్త బ్రదికియున్నంతవరకే ధర్మశాస్త్రమువలన అతనికి బద్ధురాలు గాని భర్త చనిపోయిన యెడల భర్త విషయమైన ధర్మశాస్త్రమునుండి ఆమె విడుదల పొందును. కాబట్టి భర్త బ్రదికియుండగా ఆమె వేరొక పురుషుని చేరినయెడల వ్యభిచారిణి యనబడును గాని, భర్త చనిపోయినయెడల ఆమె ధర్మశాస్త్రమునుండి విడుదల పొందెను గనుక వేరొక పురుషుని వివాహము చేసికొనినను వ్యభిచారిణి కాకపోవును.
>
> కావున, నా సహోదరులారా, మనము దేవునికొరకు ఫలమును ఫలించునట్లు మృతులలోనుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి. ఏలయనగా మనము శరీరసంబంధులమై యుండినప్పుడు మరణార్థమైన ఫలమును ఫలించుటకై, ధర్మశాస్త్రమువలననైన పాపేచ్ఛలు మన అవయవములలో కార్య సాధకములై యుండెను. ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దాని విషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రమునుండి విడుదల పొందితిమి గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీన స్థితిగలవారము కాక ఆత్మాను సారమైన నవీనస్థితి గలవారమై సేవచేయుచున్నాము.

క్రీస్తుకు, సంఘానికి మధ్యగల బాంధవ్యాన్ని ఉదహరించడానికి పౌలు వివాహాన్ని తరచుగా ఉదహరించాడు. 2 కొరింథీయులకు 11:2లో అతడిలా అన్నాడు, "పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని." 1 కొరింథీయులకు 6:17లో మనము క్రీస్తుతో "కలిసికొనినట్టు" అతడు మాట్లాడాడు. తనకు బాగుగా తెలిసిన పోలికను అతడు

ఎఫెసీయులకు 5లో ఉపయోగించాడు:

> స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను.
>
> పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధ పరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను. అటువలెనే పురుషులుకూడ తమ సొంత శరీరములనువలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు. తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును. మనము క్రీస్తు శరీరమునకు అవయవములమైయున్నాము గనుక ఆలాగే క్రీస్తుకూడ సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు. ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరును ఏకశరీరమగుదురు. ఈ మర్మము గొప్పది; అయితే నేను క్రీస్తునుగూర్చియు సంఘమును గూర్చియు చెప్పుచున్నాను (22-32 వచనాలు).

ముందుకు సాగడానికి ముందుగా, అధ్యాయం 7లో చర్చనీయాంశం "ధర్మశాస్త్రమని" గుర్తించాలి. J. D. Thomas యిలా రాశాడు: "[అధ్యాయం] 7 యొక్క సాధారణ అంశం ధర్మశాస్త్రానికి లేక చట్టానికి, క్రైస్తవునికి గల సంబంధమైయుండగా, [అధ్యాయం] 6 పాపమునకు క్రైస్తవునికి సంబంధమైయున్నది."[1] మన తరువాత పాఠంలో చట్టం యొక్క చర్చనీయాంశాన్ని చర్చించుతాం. అది మనం చేయక ముందు, క్రీస్తుతో వివాహానికి సంబంధించి కొన్ని ప్రాథమిక సూత్రాలను 1నుండి 6 వచనాలలో చూస్తాం. అందులో ప్రత్యేకించి మన జీవితాల్లో యిది కలిగించే వ్యత్యాసాన్ని నేను నొక్కి చెప్పగోరుతున్నాను.

భౌతిక స్థాయిలో వివాహమంటే కొందరికి ఏలాటి ఐడియా కూడ లేదు. వివాహితులై ఉంటారు గాని ఒంటరిగాళ్లు[2] అన్నట్టు వారింకా జీవిస్తుంటారు. ఇది ఆత్మ సంబంధంగా కూడ నిజమే. క్రీస్తుకు వివాహం చేయబడడమంటే ఏమో ఏలాటి ఐడియా కూడ కొందరికి లేదు. వారు క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెయైన సంఘంలో భాగమైయుంటారు గాని ప్రభువుతో తమకు (కమిట్‌మెంట్) ఏ విధమైన ఒప్పగింత లేదన్నట్టు కొనసాగుతారు.

ఈ ప్రసంగాన్ని "క్రొత్త దంపతులకు పాఠాలు" అని నేను పిలువనుద్దేశించాను. వివాహపు జంటతో ఉండే చట్టపరమైన ఐక్యతను గూర్చి గాక క్రీస్తుతో ఉండే ఆత్మ సంబంధమైన బాంధవ్యాన్ని నేను నొక్కి చెప్పనుద్దేశించాను. అదే సమయంలో, భూ సంబంధమైన నీ వివాహపు జంటతో ఎలా మసలుకోవాలో నీవు కొంత నేర్చుకోవచ్చు. ఎఫెసీయులకు 5:22-32లో పౌలు దృష్టి క్రీస్తు, ఆయన సంఘం మీద కేంద్రీకరించబడింది

(32 వచనం చూడు), అయితే మనం ఆ లేఖన భాగాన్ని భర్త/భార్యల సంబంధాన్ని గూర్చి నేర్చుకొనడానికి ఉపయోగించుకొనవచ్చు.

## ఎరిగియుండు (7:1-4)

మనం క్రైస్తవులమైనప్పుడు, మనం క్రీస్తును "వివాహం" చేసికొంటామని ఎరిగి యుండు. ఆ సత్యము మన మూల వాక్యంలోని 4వ వచనంలో చెప్పబడింది. ఆ వచనానికి మనం రాకముందు, దానికి ముందున్న వచనాలను మనం పరీక్షించవలసియుంటుంది.

**ఒక సూత్రము (1వ వచనం)**

అధ్యాయం 7 "లేదా" అనే పదంతో ఆరంభమౌతుంది. ఈ భాగంతో పరిశుద్ధ పరచబడడమనే గత అధ్యాయం 6లోని భాగాన్ని యిది ముడివేస్తుంది. "లేక మీకు తెలియదా ... ?" "మీరెరుగరా?" అని పౌలు అనడం యిది మూడవసారి (6:3, 16లను చూడు). ప్రతిసారి, క్రైస్తవుడు పరిశుద్ధపరచబడిన జీవితాన్ని జీవించడానికి సంబంధించిన ఆలోచనను ప్రవేశపెట్టడానికి ఒక ప్రశ్న వేయబడుతుంది. పౌలు ఉపదేశించ గోరింది వారు ఎరిగిన దానిమీద ఆధారం చేసికొనియే. అతడిలా అన్నాడు, "లేక సహోదరులారా, ... మీకు తెలియదా?" (1ఎ వచనం). 13నుండి "సహోదరులారా" అని తన పాఠకులను సంబోధించలేదు, కాని మన మూల వాక్యంలో అతడు రెండు సార్లు అలా సంబోధించాడు (7:1, 4). అధ్యాయం 7లోని ప్రాముఖ్యమైన విషయాలు సమీపించగా, రోములోనున్న వారితో తమ బంధాలు గట్టిపరచుకొనగోరాడేమో.

తాను వ్యక్తపరచబోయే సూత్రాన్ని తన సహోదరులు గ్రహించగలరనే నమ్మికను పౌలు కనుపరచాడు: "(ధర్మశాస్త్రము ఎరిగిన మీతో మాటలాడుచున్నాను)" (1బి వచనం). గ్రీకు మూలంలో "law" కు ముందు definite article ఏదీ లేదు. Larry Deason ప్రకారం, పౌలు 7వ అధ్యాయంలో "ప్రత్యేకించి మోషే ధర్మశాస్త్రాన్ని గూర్చి[3] (మాత్రమే గాక) మాట్లాడుతున్నాడు" (7 వచనం చూడు). వచనం 1లోని సూత్రం మోషే ధర్మశాస్త్రాన్ని గూర్చి నిజమే, కాని సాధారణ చట్ట విషయంలో కూడ సరియే.

ఏ సూత్రం? "మనుష్యుడు బ్రదికినంత కాలమే (చట్టము) ధర్మశాస్త్రమతని మీద ప్రభుత్వము చేయుచున్నది" (1సి వచనం). అధ్యాయం 6లో "చనిపోయినవాడు పాప విముక్తుడని" పౌలు అన్నాడు (6:7 మీద వ్యాఖ్యానాలను చూడు). ఇప్పుడతడు ఆ సత్యాన్ని నొక్కి పలుకుతున్నాడు. ఈ చట్టపరమైన సూత్రం "సార్వత్రికంగా అంగీ-కరించ బడుతుంది పోటీపడకయుంది."[4] ఈ సూత్రానికి పౌలు ఎన్ని ఉదాహరణలైనా చెప్పియుండవచ్చు: మృతుడు పన్నులు కట్టనవసరం లేదు; తాను చేసిన నేరాలకు మృతుడు కోర్టులో నిలబడనక్కర లేదు.[5] ఏదియెలాగున్నా, పౌలు అనుదిన ఉదాహరణను, తన ఉద్దేశాలకు బహు శ్రేష్ఠంగా సరిపోయిన దాన్ని కోరుకున్నాడు: అది వివాహం.

**ఒక ఉదాహరణ (2, 3 వచనాలు)**

వచనం 2 "ఎందుకనగా" (*gar*)తో ఆరంభించి – దానికి "హేతువును చూపుతోంది." అనేక తర్జుమాల్లో "ఉదాహరణకు" అని ఉంది (NIV; REB; Phillips) లేక "for instance" అని (JB; AB) అన్నాయి. పౌలు యిలా అన్నాడు, "ఎందుకనగా [ఉదాహరణకు] భర్తగల స్త్రీ, భర్త బ్రదికియున్నంతవరకే ధర్మశాస్త్రమువలన అతనికి బద్ధురాలు గాని, భర్త చనిపోయినయెడల భర్త విషయమైన ధర్మశాస్త్రమునుండి ఆమె విడుదల పొందును" (2 వచనం).

"భర్త విషయమైన ధర్మశాస్త్రము" (అక్షరార్థంగా, "ఆమె భర్త యొక్క చట్టము") అంటే, భర్తతో భార్యను బంధించే చట్టం. మోషే ధర్మశాస్త్రమందు కనబడే విధులు పౌలు మనస్సులో ఉండియుండవచ్చు. అయితే అనేక సమాజాలకు వివాహానికి సంబంధించిన కట్టడలుంటాయి. ఆ చట్టాలు భార్యను భర్తతో అతడు బ్రదికియున్నంతవరకు బంధిస్తాయి, కాని అతడు చనిపోతే అవి ఆమెను ఏ మాత్రము బంధించవు. ఈ జీవితం గతించిపోయిన మీదట, జనులు "పెండ్లిచేసికోరు, పెండ్లికి యివ్వబడరు" (మత్తయి 22:30) అని యేసు చెప్పారు.

వచనం 3లో పౌలు ఈ ఉదాహరణను వివరిస్తూ యిలా అన్నాడు, "కాబట్టి భర్త బ్రదికియుండగా ఆమె వేరొక పురుషుని చేరినయెడల వ్యభిచారిణియనబడును గాని; భర్త చనిపోయినయెడల ఆమె ధర్మశాస్త్రమునుండి విడుదల పొందెను గనుక వేరొక పురుషుని వివాహము చేసికొనినను వ్యభిచారిణి కాకపోవును" (నొక్కి చెప్పింది నాది). "చేరుట" అనే దానికి గ్రీకు పదం *ginomai* పలు ఉద్దేశాలకు ఉపయోగించేది. దానికి ప్రాథమికంగా, "అగుట" అని అర్థం.[6] ఈ సందర్భంలో, "ఒక పురుషునికి భార్యగా అవ్వడం" (అంటే, "వివాహం చేసికొనడం"; NIV; McCordలు చూడు).

"చేరిన" లేక "వివాహము చేసికొనిన" అనేదానికి బదులు కొన్ని తర్జుమాలు "తో జీవించు" లేక "ఆమె తన్ను యిచ్చుకొనుట" అని ("లైంగిక బాంధవ్యాలను" చూపే పదాలు వాడాయి). ఏదియెలాగున్నా, *ginomai* అనే పద ప్రయోగాన్ని గమనించు – ("joined" అని తర్జుమా చేయబడింది) వచనం చివరి భాగంలో. NIV "marry" అని అన్న విషయాన్ని Leon Morris గుర్తించి యిలా చెప్పాడు, " 'వివాహము' చేసికొను అనడానికి వాడే సాధారణ పదాన్ని పౌలు ఉపయోగించకపోయినా, తేటగా దాని అర్థం యిది."[7] భర్త బ్రదికి ఉన్నంతవరకు ఆమె అతనికి బద్ధురాలు గాని అతడు చనిపోయినట్టయితే, ఆమె తిరిగి వివాహం చేసికొనడానికి స్వతంత్రురాలై ఉంటుందని పౌలు తిరిగి అన్నాడు.

**ఒక వర్తింపు (4వ వచనం)**

పౌలు ఒక పోలికను నిర్మించడానికి సిద్ధంగా ఉన్నాడు – క్రొత్త భర్తను చేసికొనడానికి మరణం ద్వారా పాపులు స్వతంత్రులుగా చేయబడ్డారని చూపడానికి రంగం సిద్ధమయ్యింది – కాని మనం ఎదురు చూచినట్టుగా అతడు వర్తింపు చేయలేదు. తన ఉదాహరణలో భర్త చనిపోయాడు, కాని అతని వర్తింపులో చనిపోయింది భార్య.[8]

ఏదియేలాగున్నా, ఇది క్రైస్తవుడు పాపము విషయమై చనిపోయిన గతపుదానితో సంబంధం కలిగియుంది (రోమా 6:2, 7, 8, 11). చిత్రంలో,[9] పాయింటు ఏకంగా నిలిచియుండగా, యిటునుండి అటు జరిగే వీలుంది: వివాహ బంధాలను మరణం రద్దు చేసి తిరిగి పెండ్లి చేసికొనే వీలు కలిగిస్తుంది.

"కావున సహోదరులారా," "... మృతులలోనుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి" అని పౌలు అన్నాడు (7:4). గ్రీకు మూలంలో, "ధర్మశాస్త్రము" అనే దానికి ముందు definite article ఉంది, అందువలన NASB లోను మరియు అనేక యితర తర్జుమాల్లోను "Law" అనేదానికి "L" పెద్ద అక్షరం పెట్టారు, మోషే ధర్మశాస్త్రమే పౌలు మనస్సులో ఉన్నట్టు అది సూచిస్తుంది.

కొన్నిసార్లు వ్యాఖ్యానకర్తలు దీనికి ఆక్షేపణ చెప్పుతారు, యూదులు ధర్మశాస్త్రానికి కాక దేవునికే "వివాహం" చేయబడినట్టు (యిర్మీయా 31:32 చూడు), మరియు ధర్మశాస్త్రం కేవలం "వివాహపు కాంట్రాక్ట్‌లో" భాగమైయుందని వారంటారు. ఇది నిజమే, గాని యూదులు ధర్మశాస్త్రాన్ని ఎంతగా హెచ్చించారంటే, వారు దానికి వివాహం చేయబడినట్టు భావించారు. నిశ్చయంగా, వారు దానిచే "బంధించబడ్డారు" (రోమా 7:6 చూడు). ఆ బాంధవ్యంనుండి "క్రీస్తు శరీరము ద్వారా" వారు విడుదల చేయబడినట్టు పౌలు చెప్పాడు (7:4బి).

ఆత్మ సంబంధమైన స్వాతంత్ర్యాన్ని మనం ఎలా పొందామో వ్యక్తపరచడానికి "ఆయన శరీరము ద్వారా" అని చెప్పడం కొంత అసామాన్యంగానే ఉంది. క్రీస్తు సంఘము ఆయన శరీరము అని పిలువబడినందున (ఎఫెసీయులకు 1:22, 23; కొలొస్సయులకు 1:18; 1 కొరింథీయులకు 12:27 చూడు), రక్షింపబడిన ప్రజల శరీరంగా మనం రూపొందడాన్ని గూర్చి పౌలు మాట్లాడుతున్నట్టు కొందరు తలంచారు. ఉదాహరణకు, రోమా 7:4లో క్రైస్తవులు "క్రీస్తు శరీరము యొక్క భాగమైయున్నట్టు" CEV, TEV గుర్తిస్తాయి. సిలువకు మేకులతో కొట్టబడిన "క్రీస్తు శరీరమును" గూర్చి పౌలు యిక్కడ మాట్లాడినట్టున్నాడు "[సిలువ వేయబడిన] క్రీస్తు శరీరము ద్వారా మీరు మరణించితిరి" అని AB అంది. "విధి రూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుటచేత ..." అని ఎఫెసీయులకు 2:14 అంది (నొక్కి చెప్పింది నాది).

రోమా 7:4లో NEB యిలా అంది, "క్రీస్తు శరీరంతో ఒకటిగా చేయబడడంవలన ధర్మశాస్త్రమునకు మీరు మృతులైతిరి." మనం బాప్తిస్మం పొందినప్పుడు, "క్రీస్తు శరీరంతో మనం ఒకటిగా చేయబడ్డాం." "క్రీస్తు శరీరము ద్వారా" అనే ప్రయోగము "మనము 'బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి' మరియు 'ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైతిమి' అని అధ్యాయం 6లో పౌలు నొక్కి చెప్పిన సత్యంతో సంబంధం కలిగియుందని Morris అభిప్రాయపడ్డాడు (6:4, 5)."[10] "బాప్తిస్మమువలన క్రీస్తు మరణంలో మనం పాలు గలవారమై యుంటామని" సాధారణంగా William Barclay రాశాడు.[11]

మన మూల వాక్యంలో కొనసాగుతూ, "క్రీస్తు శరీరము ద్వారా మనము ధర్మశాస్త్రము నకు చచ్చినవారమైతిమి" అని మనం చూచాం (4ఎ, బి వచనం). "ధర్మశాస్త్ర విషయం మనం ఎందుకు మృతులమయ్యాం"? "మనము వేరొకని చేరునట్లు" (4సి వచనం). పౌలు యిక్కడ యజమానుడు, బానిస అనే చిత్రానికి మార్చుతున్నట్టు కొందరు తలంచుతున్నారు. "చేరుట" అని వచనం 4లో ఉన్నది, వచనం 3లో సూచించినట్లు వివాహాన్ని సూచిస్తుంది. వివాహపు సాదృశ్యాన్ని పౌలు ఉపయోగించడాన్ని కొనసాగించాడు (KJV; McCord; SEBలను చూడు).

మనం ఎవరిని వివాహం చేసికొంటాం? "మృతులలోనుండి లేపబడిన క్రీస్తును" (4డి వచనం). ప్రేమతో ఉండే భార్యభర్తలను మించిన సన్నిహితమైన మానవ సంబంధం ఏదియు ఉండదు. క్రీస్తు ఆయన సంఘము అనేవారికి మధ్యగల ఆత్మ సంబంధమైన బాంధవ్యం కంటె ఎక్కువ సన్నిహితమైనది మరేదియు ఉండదు. ఈ విధంగా క్రీస్తుతో మనకున్న ప్రత్యేకమైన ఐక్యతను పౌలు చిత్రించాడు – మర్మమైయున్న, విధేయతతో కూడిన, ఆధిక్యతగల, యేసుతో మనకున్న సన్నిహిత[12] ఐక్యము అది.

ఈ అద్భుత సత్యమందు గుప్తమైయున్నవాటిని మనం చూడక ముందు, అది ఎంత ఆశ్చర్యకరమైనదో ఓ క్షణంసేపు ఆలోచించుదాం. ధర్మశాస్త్రానికి "వివాహం" చేయబడి ఉండడమంటే ఏమైయుంటుందో ఆలోచించు. రాజీపడని లోప రహితత్వవేత్తని ఒక యువతి వివాహమాడితే ఎలాగుంటుందో ఊహించు. అతడు చెడ్డవాడు కాడు; అతడు తానే "లోప రహితుడు," అతడు నిన్ను లోప రహితంగా ఉండాలని ఎదురు చూస్తాడు. అనుదినము నీవు చేయవలసిన కార్యాల జాబితాను తయారుచేస్తాడు; ఆ జాబితాలో ఉన్నవన్నీ లోపరహితంగా నీవు చేయాలి, చేయ తప్పిపోయినందుకు అతడు ఏ సాకును అంగీకరించబోడు. తన (డిమాండ్స్) కాగోరినవాటి విషయంలో అతడు దయలేనివాడు మనస్సు కరుగనివాడు. ఎన్నడు ఏ సహాయాన్ని అందించడు (గలతీయులకు 3:10). ఆలాటి పురుషుని వివాహం చేయబడడానికి ఏ స్త్రీయైనా యిష్టపడుతుందా? లేక ప్రతి దినం తన ముఖం చూడడం కష్టంగా కన్పిస్తుందా? ధర్మశాస్త్రానికి "వివాహం" చేయబడడ మంటే అలా ఉంటుంది. అది డిమాండ్స్ చేసింది, పతనాలను, లోపాలను అది ఎత్తి చూపి శిక్ష విధించింది, అది శాశ్వతమైన ఏ ఉపశమనమును యివ్వలేదు, నిజమైన నిరీక్షణయే లేదు.

క్రీస్తుతో వివాహం చేయబడడం ఎలా ఉంటుంది? క్రీస్తు పరిపూర్ణుడు కారా? అవును. ధర్మశాస్త్రంకంటెను అనంతంగా పరిపూర్ణుడు (లోప రహితుడై) యున్నాడు (హెబ్రీయులకు 4:15; 9:14 చూడు). ధర్మశాస్త్రంకంటెను మిన్నగా (ఎక్కువగా) క్రీస్తు మననుండి కోరడా? అవును, అంతకు మిన్నగానే (మత్తయి 5:27, 28; ఎఫెసీయులకు 5:27 చూడు). అప్పుడు వ్యత్యాసం ఏమిటంటా? వ్యత్యాసమేమంటే, ప్రభువు మనలను ప్రేమిస్తున్నాడు, ఆయన నిజంగా మనలను ప్రేమిస్తున్నాడు; ఆయన మనకొరకు తన ప్రాణాన్ని పెట్టాడు (ఎఫెసీయులకు 5:25). వ్యత్యాసమేమంటే, తన ప్రేమనుబట్టి ఆయన మనం ఏమి చేయలేమో దాన్ని మనకొరకు చేస్తాడు. ఒక యౌవనురాలైన తల్లి తాను చేయవలసిన దానినంతటిని బట్టి సొక్కి సోలిపోయి, సమస్తాన్ని చేయ శక్తిగాని,

సమయం గాని లేక పడిపోయినట్టు నా మనస్సులో నేను చూస్తున్నాను. అప్పుడు తన్ను ప్రేమించే తన భర్త తన చేయి ఆమెమీద వేసి, “నేను కొంచెంసేపు బిడ్డను తీసికొంట-ాను. నేను అన్నం తయారుచేసి, బట్టలు ఉతికేస్తాను. నీవు విశ్రాంతి చేసికో.” అవును, నా ఉదాహరణ సంపూర్ణమైనది కానే కాదు; మనకు ప్రేమగల, శ్రద్ధచూపే, దయగల భర్త: యేసుక్రీస్తు ఉన్నాడు!

## అప్పగించుకో (7:2-4)

ఈ సత్యాన్ని మనస్సులో ఉంచుకో. ఆత్మ సంబంధమైన క్రొత్త దంపతులకు అవసరమైన ఏ యితర పాఠాలు నేర్చుకోగలమో చూద్దాం. ఇంతవరకు చూచిన వాటిని వెనుకకు తిరిగి చూస్తే, మూడు ప్రాముఖ్యమైన సూత్రాలను కనీసం చూడగలం. మొదటిది, మనం మన భర్తకు సమర్పించుకున్నవారమైయుండాలి.

వివాహం మీద తేటైన ఆదేశాలను యివ్వడం రోమా 7:1-6లో పౌలు ఉద్దేశం కాదు, అయితే తన మాటలనుండి ఒక వాస్తవం విదితమైయుంది: వివాహం జీవితాంతం వరకు. “భర్తగల స్త్రీ భర్త బ్రదికియున్నంత వరకే అతనికి బద్ధురాలు ... కాబట్టి భర్త బ్రదికియుండగా వేరొక పురుషుని చేరినయెడల వ్యభిచారిణి యనబడును ...” (2ఎ, 3ఎ వచనాలు). “మృతులలోనుండి లేపబడిన క్రీస్తును” (4డి వచనం) సూచించుట పౌలు యేసును సూచించుట లేదని కొందరు సలహా యిస్తారు. అయితే 2, 3 వచనాలలోని వివాహ వివరణలో మన ఆత్మ సంబంధమైన వివాహము భర్త మరణమువలన తెగిపోదు అని చెప్పడానికి “మృతులలోనుండి లేపబడిన క్రీస్తు మరెన్నడు చనిపోడని” హామీ యివ్వబడింది (6:9).

వివాహం జీవితాంతంవరకు. వేరొక చోట దీనికి క్రీస్తు ఒక్క మినహాయింపును యిచ్చారు (మత్తయి 19:3-9),[13] అయితే పౌలు ఆ మినహాయింపుతో డీల్ చేయడం లేదు. అతడు కేవలం నియమంతోనే అక్కర కలిగియున్నాడు: వివాహము జీవితాంతము వరకు! “మన యిద్దరము జీవించు పర్యంతము” అని అమెరికా వివాహపు వాగ్దానాలు ఉంటాయి “మరణము మనలను ఎడబాపువరకు” అని కూడ అంటారు. ఇవి చేర్చబడ లేదు ఎందుకంటే అవి “పారంపర్యాలకు” సంబంధించినవి అని కాదు, అవి వివాహానికి దేవుని ఏర్పాటును వ్యక్తపరుస్తాయి.

వివాహపు వాగ్దానాలు విషాదకరంగా కొందరు తేలికగా ఆలోచిస్తారు - అంతకంటెను విషాదకరమైనదేమంటే, ప్రభువుకు జీవిత పర్యంతమైన సమర్పణ చేయకుండగనే కొందరు క్రీస్తు పెండ్లి కుమార్తె యొక్క భాగమైయుంటారు. “అంతమువరకు సహించినవాడే రక్షింపబడును” అని ప్రభువువారు స్పష్టం చేశారు (మత్తయి 10:22; నొక్కి చెప్పింది నాది).

## నమ్మకముగా ఉండు (7:3)

7:1-4నుండి విదితమైన మరొక పాఠమేమంటే, మన వివాహపు భాగస్వామికి మనం నమ్మకంగా ఉండవలసిన అవసరం ఉంది: “... భర్త బ్రదికియుండగా ఆమె

వేరొక పురుషుని చేరినయెడల వ్యభిచారిణియనబడును" (3ఎ వచనం). "అనబడును" అనే పదం *chrematizo*నుండి వచ్చింది. బహిరంగంగా[14] ఎరుగబడినదాన్ని సూచిస్తుంది. "ఆమె వ్యభిచారమనే కళంకముతో మైలపడుతుంది" అని Phillips అంటుంది.

పాత నిబంధనలో, ఇశ్రాయేలు యెహోవా పెండ్లి కుమార్తెగా ఎంచబడింది; అయితే జనులు "యితర దేవతలతో వ్యభిచరించుచు వచ్చారు" (న్యాయాధిపతులు 2:17; 8:33; 1 దినవృత్తాంతములు 5:25 చూడు). ఈ విధంగా ఇశ్రాయేలీయులపై ఆత్మ సంబంధమైన వ్యభిచారంతో ఫిర్యాదు చేయబడింది (యెహెజ్కేలు 23:37 చూడు). నీవు, నేను కూడ ఆత్మ సంబంధమైన వ్యభిచారపు దోషులై ఉండ వీలుంది. ఎలాగు? ఏదో యొక దానిని – యేసుకు ముందు ఉంచే దేనినైనా. యాకోబు యిలా రాశాడు, "[ఆత్మ సంబంధమైన] వ్యభిచారిణులారా, యీ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును" (యాకోబు 4:4). క్రీస్తు స్వయంగా తానే యిలా తెలిపారు, "తండ్రినైనను తల్లినైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాదు; కుమారునినైనను కుమార్తెనైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాదు" (మత్తయి 10:37; 6:33 చూడు).

వివాహపు జంటలోని పురుషుడు గాని, స్త్రీ గాని ఒకరియెడల ఏ ఒక్కరైనా అపనమ్మకంగా ఉన్నప్పుడు, రెండవ వ్యక్తి హృదయం పగిలిపోతుంది. క్రీస్తు పెండ్లి కుమార్తెగానున్న సభ్యులు ప్రభువుకు అపనమ్మకంగా ఉంటే ఆ హృదయ వేదన మరి యెక్కువగా ఉంటుంది. ప్రభువు కోరిన "పరిశుద్ధమును నిష్కళంకమునగు" పెండ్లి కుమార్తెగా ఉండ ప్రయత్నించుదాం (ఎఫెసీయులకు 5:27). స్ముర్ణలోని సంఘానికి ప్రభువు యిలా తెలిపారు, "మరణమువరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీట మిచ్చెదను" (ప్రకటన 2:10).

## ఫల భరితముగా ఉండు (7:4, 5)

ఆత్మ సంబంధులైన నూతన దంపతులకు మరి యింకా ఏ పాఠాలను కనుగొనగలం? వచనం 4లోని పౌలు యొక్క సత్వర ఉద్దేశం[15] ధర్మశాస్త్రము విషయమై చనిపోవడం క్రీస్తుకు వివాహం చేయబడడమే. తరువాత ఆయన చివరి ఉద్దేశాన్ని యిచ్చాడు: "దేవునికొరకు ఫలమును ఫలించునట్లు" [*karpophoreo*] (4ఎ వచనం). "మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించుడి" అని చాలా కాలం క్రితం దేవుడు ఆదాము, హవ్వలకు తెలియజేశాడు (ఆదికాండము 1:28). వివాహమందు దేవుని ఉద్దేశాలలో ఒకటి పిల్లలను కనడం. ఆలాగే, ఆత్మ సంబంధమైన వివాహమందు మనం దేవునికొరకు "ఫలములు ఫలించాలి" (యోహాను 15:1, 2 చూడు).

### ఏమి?

మనం ఫలించవలసిన "ఫలమేమి"? పోలికను పొడిగించుటను నొక్కి చెప్పుటకు

శోధింపబడి సువార్తను ప్రకటించడం పౌలు మనస్సులో ఉన్నదనే తీర్మానానికి వస్తాం. భార్యభర్తలు సహజంగా బిడ్డలను కనడం ఎలాగో, అలాగే "క్రీస్తునందు పసిపిల్లలను" కనవలసి యుంటుంది (1 కొరింథీయులకు 3:1, KJV చూడు). "నారింజ చెట్టుకు నారింజ పండు, యాపిల్ చెట్టుకు యాపిల్ పండు పండుతుందని చెప్పబడింది. ఆలాగే క్రైస్తవునికి ఫలము క్రైస్తవుడు."

ఏదియెలాగున్నా, సందర్భంలో, విశాలమైన వర్తింపు చేయవలసియుంటుంది. అధ్యాయం 6ను పఠించునప్పుడు, *karpos* ("ఫలము") అనేది సాధారణంగా వాడ బడినట్టు చూచాం ("ఫలం" అని 6:21, 22ల్లో తర్జుమా చేయబడింది). అధ్యాయం 7లో వచనం 4లోని "ఫలము" వచనం 5లోని "మరణ ఫలమునకు" వ్యత్యాసంగా ఉంటుంది. అందువలన వచనం 4 యొక్క "ఫలం" "నీతి ఫలమని" లేక దాన్ని పోలినదని మనం తలంచవలసి యుండవచ్చు. (ఫిలిప్పీయులకు 1:11 చూడు.)

ఈలాటి ఫలమును మనం ఎలా ఫలిస్తాం? మొదటిగా, సరియైన లక్షణాలు[16] కలిగియుండడంవలన. మనకు ఉండవలసిన లక్షణాలకు సంబంధించి, పౌలు యిలా రాశాడు, "**ఆత్మ** ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘ శాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" (గలతీయులకు 5:22; నొక్కి చెప్పింది నాది). తరువాత మనకు సరియైన కార్యాలు కావాలి. "అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టునట్లు, ఆయనకు తగినట్టుగా నడుచుకొనవలె ననియు, ప్రతి సత్కార్యములో సఫలులు కావాలని" పౌలు కొలస్సీలోని పరిశుద్ధుల కొరకు ప్రార్థించాడు (కొలొస్సయులకు 1:10; నొక్కి చెప్పింది నాది).

సువార్త ప్రకటన అనే భావాన్ని యిది మినహాయిస్తుందా? లేదు. అధ్యాయం 1లో, రోములో కూడ "ఏదైనా ఫలం" పొందాలని అక్కడికి ప్రయాణం చేయాలని పౌలు కోరాడు (1:13). ఆ వచనంలో[17] అక్కడున్న ప్రజల మధ్య కొందరిని మార్చాలని పౌలు మనస్సులో ఉన్నట్టు కొందరు రచయితలు వ్యక్తపరచారు. ఇతరులకు ఉపదేశించడం, బాప్తిస్మమియ్యడం (మత్తయి 28:19) అనేది "ఫల భరితమైన" జీవితాలకు ప్రధానమైన భాగమైయుంటుంది. "నశించినదానిని వెదకి రక్షించుటకు" ఆయన వచ్చినట్టు ప్రభువు తెలిపారు (లూకా 19:10). మనము ఆయన "అడుగుజాడలననుసరించి నడుచు కోవాలి" (1 పేతురు 2:21).

## ఎందుకు?

దేవుని కొరకు మనము "ఫలములు ఫలించుట" ఎందుకు ముఖ్యం? ఎందుకంటె మనము క్రీస్తుకు వివాహం చేయబడక ముందు ఆలాటిది అసాధ్యం: "ఏలయనగా మనము శరీర సంబంధులమైయుండినప్పుడు మరణార్థమైన ఫలమును ఫలించుటకై, ధర్మశాస్త్రమువలననైన పాపేచ్ఛలు మన అవయవములలో కార్య సాధకములైయుండెను" (5 వచనం). ఇక్కడ "శరీర సంబంధులమై" యున్నప్పుడు అంటే "శరీరములో ఉన్నప్పుడు" అని అర్థం కాదు, వారిప్పుడు ఏ మాత్రము "శరీర సంబంధులు" కారు. "శరీరం" అనే పదాన్ని తరువాత వివరిస్తాను. క్రీస్తు లేనప్పుడు వారి ఆత్మ సంబంధమైన స్థితిని అది

సూచించిందని ఆలోచించితే ప్రస్తుతానికి సరిపోతుంది.

వారు ఆలాటి దౌర్బల్య స్థితిలో ఉండగా, “ధర్మశాస్త్రమువలన పాపేచ్ఛలు (రేకెత్తించ బడ్డాయి)” వారి అవయవములలో కార్యసాధకములైనాయి (5బి వచనం). ధర్మశాస్త్రం “పాపేచ్ఛలను” రేకెత్తించింది. అది ఎలాగైయుంటుంది? దీన్ని మనం తరువాత పాఠంలో సవిస్తరంగా చర్చించుదాం. మనలో ఎక్కువమంది – మనలో అత్యధిక సంఖ్యాకులే కావచ్చు – తిరుగుబాటు స్వభావం గలవారమై ఉన్నాం. మనం యితరులను అవమానంగా తలంచు స్వభావముగలవారమై ఉన్నాం. అందువలన, “చేయకూడదు” అని ధర్మశాస్త్రం చెప్పినప్పుడు “ఏమి చేయాలో నీవు నాకు చెప్పకూడదు” అన్నట్టు పాపేచ్ఛతో శరీరం తిరగబడింది – తత్ ఫలితంగా పాపం జరిగింది.

దీన్ని నీ మనస్సులో ఉంచుకొని, అప్పుడు వచనం 5 మొత్తంగా చూడు. ఈ వచనంలో పౌలు యొక్క చిత్రం శరీర వాంఛ యొక్క పరోక్ష ప్రభావం మీద ఆధారపడి ఉంటుంది. (ఈలాటి రూప వర్ణనకు యాకోబు 1:14, 15 చూడు.) ఒక పురుషుడు, ఒక స్త్రీ తమ శరీర వాంఛలు వశపరచుకోలేనప్పుడు పాపము (జారత్వం) కొన్నిసార్లు జరుగుతుంది. ఒక ఫలితం కోరదగని గర్భిణి కావచ్చు. ఆలాగుననే, మనము “శరీర” స్వభావముగలవారమై ఉన్నప్పుడు, మన పాపేచ్ఛలు రేకెత్తించబడి మనం పాపం చేశాం. అప్పుడు, స్త్రీ గర్భంలో శిశువు ఎదుగుతున్నట్టే, మన దేహంలో పాపేచ్ఛలు కార్య సాధకములై ఉండేయి (రోమా 7:5సి; REB; JBలను చూడు). జీవాన్ని తీసుకరావడానికి బదులుగా, మనం “మరణాన్ని” కంటాం (5డి వచనం). Eugene Peterson యిలా వ్రాశాడు, “చివరకు, దానికై మనం చూపవలసినదంతా అకాల ప్రసవాలు మరియు జీవం లేకుండిన పుట్టుకలు” (MSG).

వివాహం యొక్క పోలిక అంత దూరం కొనిపోడానికి పౌలు ఎన్నడూ ఉద్దేశించ లేదని కొందరు ఆక్షేపించవచ్చు. అదే వాస్తవమైయున్నా, మనం దీని విషయంలో ఏకీభవించవచ్చు: క్రైస్తవులు కాక మునుపు మనం “దేవునికి ఫలములను” కాక “మరణ ఫలములను” మాత్రమే తెచ్చుచుంటిమి.

4వ వచనం చివరి భాగం మరియు 5వ వచనం అన్వయం చేయుటకు సహక రిస్తుంది: మనం క్రీస్తుకు వివాహం చేయబడినందున, మనం ఫలభరితంగా ఉండి, “దేవుని కొరకు ఫలములు” ఫలించాలి. “మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును” అని ప్రభువైన యేసు అన్నారు (యోహాను 15:8ఎ); “నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును” (యోహాను 15:2ఎ). “ఫలింపని క్రైస్తవుడు నిజమైన క్రైస్తవుడు కాదు” అని MacArthur వక్కాణించాడు.[18]

వచనం 4లో మధ్యమ పురుష (“మీరు”) నుండి ప్రథమ పురుష (“మనము”) అనే దానికి వాక్యం మధ్యలోనే మార్చిన సంగతి గమనించు: “... మనము దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు ... మీరును ... మృతులైతిరి” (నొక్కి చెప్పింది నాది). ప్రథమ పురుష వచనం 5లో కూడ కొనసాగింపబడింది: “... మనము శరీర సంబంధులమై యుండినప్పుడు మరణార్థమైన ఫలమును ఫలించుటకై ... పాపేచ్ఛలు మన అవయవము లలో కార్య సాధకములైయుండెను” (నొక్కి చెప్పింది నాది). తన

సొంత మార్పు తటాలున పౌలుకు జ్ఞాపకం వచ్చియుండ వచ్చు. అతడు ధర్మశాస్త్రంచేత "నిర్బంధింపబడినప్పుడు" (6 వచనం), అతడు దేవుని కొరకు ఫలము ఫలిస్తున్నట్టు తలంచాడు (అపొస్తలుల కార్యములు 26:9 చూడు). క్రీస్తు అతనికి ప్రత్యక్షమైనప్పుడు, కేవలం అతడు మరణం కొరకు ఫలమును ఫలిస్తున్నట్టు తాను గుర్తెరిగాడు. ఏదియెలాగున్నా, సిలువ వేయబడిన క్రీస్తు శరీరం ద్వారా, అతడు ధర్మశాస్త్రంనుండి విడుదల పొందినవాడయ్యాడు – అప్పుడు తన ప్రియ ప్రభువు కొరకు ఫలం ఫలించ గలిగాడు!

## సహాయకారివైయుండు (7:6)

ఒకప్పుడు పౌలు పాఠకులు పాపపు బానిసలైయుండేవారు (6:17ఎ). "ఇప్పుడైతే" "దేనిచేత నిర్బంధింపబడితిమో దాని విషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రమునుండి విడుదల పొందితిమి" (7:6ఎ, బి). … నవీన స్థితిగలవారమై "సేవ చేయుచున్నాము." "సేవచేయు" అనేది *douleuo* అనే క్రియా పదంనుండి వచ్చినందున, వివాహపు పోలికనుండి, "బానిసత్వపు" పోలికకు పౌలు మార్చినట్టు (6:16–23) కొందరు అభిప్రాయపడ్డారు. 7:6లో రూపచిత్రాల్లో కొంత ఒకదానిపై మరొకటి పడిపోయినట్టుంది. ముందువాడిన పదజాలాన్నే పౌలు యింకను వాడుతున్నాడు. వచనం 4లో "ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి" అని అతడు చెప్పాడు. ఇప్పుడు, వచనం 6లో, "దేనిచేత నిర్బంధింప బడితిమో [అంటే, ధర్మశాస్త్రం] దాని విషయమై చనిపోయినవారమైతిమి." వివాహపు ఉదాహరణ మీద పౌలు నిర్మాణం చేస్తున్నాడని నేను నమ్ముతున్నాను.

ఆదియందు, పురుషునికి "సాటియైన సహాయముగా ఉండునట్లు" దేవుడు స్త్రీని సృజించాడు (ఆదికాండము 2:18). క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెగా, మనము ఆయనకు సహాయం చేయ నేర్చుకోవాలి. రోమా 7:6లోని పదజాలాన్ని వాడగోరితే, మనమాయనకు సేవచేయాలి. క్రీస్తును సేవించాలంటే అర్థమేమి? ఆ చిత్తము ఏమైయున్నా, మనమాయన చిత్తాన్ని జరిగించవలసినవారమైయున్నాం.[19] "పెండ్లి చేసికొనిన" అనేది వచనం 2లో ఉన్న "మగనాలి" ("పెండ్లయిన స్త్రీ") క్రొత్త నిబంధనలో యిక్కడ మాత్రమే కన్పిస్తుంది: *hupandros* సంయుక్త అక్షరం అంటే, "[*hupo*] క్రింద [*andros, aner*నుండి]." క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెగా మనం ఆయన "క్రింద" ఉన్నాం. ఎఫెసీయులకు 5లో విస్తరింపజేయబడిన వివాహపు పోలికలో, "క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నాడు" మరియు సంఘము "క్రీస్తునకు లోబడవలసియున్నది" (23, 24 వచనాలు).

ప్రభువును సేవించడంలో మన స్వభావం ఎలాటిదైయుండాలి? ఆయనను సేవించడానికి మనం కోపగించుకోవలెనా? ఆయన మనకు ఏమి చేశారో గ్రహించితే అలాగుండం. ఆయన మనకు అనేక విధాలుగా సేవ చేశాడు! ఆయనను సేవించునప్పుడు కేవలం అల్పమైనవాటిని మనం చేయాలా? నిజంగా ఆయనను ప్రేమించితే కాదు. కేవలం చట్టం అనుసరించడం అనేదానికంటే, ఎంతో ఎక్కువగా చేయడానికి ప్రేమ మనకు బుద్ధి పుట్టిస్తుంది! అది మనలను చివరి పాయింటుకు తెస్తుంది.

## ప్రేమ కలిగియుండు (7:6)

ప్రియమైన భార్య తన భర్తను ఎలా ఆనందింపజేయ ప్రయత్నిస్తుందో, ఆలాగున మనం క్రీస్తును సంతోషపెట్ట ప్రయత్నించాలి, వెనుక ముందు ఆడే బానిస తన యజమానుని సంతోషపరచ ప్రయత్నించినట్టు కాదు. "మనము అక్షరానుసారమైన ప్రాచీన స్థితిగలవారము కాక [*pneuma*] ఆత్మానుసారమైన నవీన స్థితిగలవారమై [*gramma*] సేవ చేయుచున్నాము" (7:6బి, సి) అని పౌలు అన్నాడు. జనులు కొన్నిసార్లు "ధర్మశాస్త్రము యొక్క ఆత్మ" మరియు "ధర్మశాస్త్రము యొక్క అక్షరమును" గూర్చి సూచిస్తారు. "ధర్మశాస్త్రము యొక్క స్వభావము ప్రాముఖ్యమయ్యింది గాని ధర్మశాస్త్రం యొక్క అక్షరం కాదని" కొందరు చెప్తుతుంటారు. John R. W. Stott యిలా అన్నాడు, "పౌలు మనస్సులో ఉన్నది ధర్మశాస్త్రము యొక్క 'అక్షరము,' 'ఆత్మ' అనేవాటి మధ్య వ్యత్యాసం అని చెప్పబడేది కాదు."[20] Douglas J. Moo అంగీకరిస్తున్నాడు: "దాని ప్రయోగాలెన్నిటిలోనైనా ఈ భాష యొక్క వర్తింపుకు పౌలు ఏలాటి సపోర్టు కొంచెంగానైనా యివ్వలేదు (రోమా 2:29; 7:6; 2 కొరింథీయులకు 3:6–7)."[21]

రోమా 7:6లోని చివరి భాగంలో రెండు తారతమ్యాలు చూపబడ్డాయి. మొదటిది "ప్రాచీనము," "నవీనము" అనేవాటి మధ్య – లేక CJB అన్నట్టు "ప్రాచీన మార్గము" మరియు "నవీన మార్గము." ఈ మాటల్లో పాత నిబంధన, క్రొత్త నిబంధన మధ్య తారతమ్యం చూడలేకపోవడం కష్టం (హెబ్రీయులకు 9:15; యిర్మీయా 31:31–34 చూడు).[22] ఆత్మ/అక్షరము అనేవాటి మధ్య వ్యత్యాసాన్ని పౌలు ముమ్మారు ఉపయోగించాడు. వీటిలో మొదటిది, రోమా 2:29, సందర్భంలో "అక్షరము" అనేది మోషే ధర్మశాస్త్రాన్ని సూచిస్తుంది.[23] 2 కొరింథీయులకు 3:6లో "అక్షరము" "రాళ్లమీద చెక్కబడిన అక్షరమును [పది ఆజ్ఞలను]" సూచిస్తుంది (7 వచనం). ఆలాగే, రోమా 7:6లో "అక్షరము" అనే పదం ప్రాథమికంగా మోషే ధర్మశాస్త్రాన్ని సూచిస్తుంది (7 వచనం చూడు). గనుక, పౌలు మాట్లాడిన ప్రాచీన స్థితి/నవీన స్థితి అనేది పాత, క్రొత్త నిబంధనల మధ్య తారతమ్యమని మనం తీర్మానిస్తున్నాం.

వచనం 6 చివరి భాగంలో "ఆత్మ" మరియు "అక్షరము" అనేవాటి మధ్య రెండవ తారతమ్యం చేయబడింది. పౌలు కేవలం రెండు నిబంధనల మధ్య మాత్రమే గాక, "రెండు నిబంధనల సూత్రాల" మధ్య కూడ తారతమ్యాన్ని సూచించాడని Thomas తెలిపాడు.[24]

**"ఆత్మ"** అనేదానిలో **"ఆ"** అని పెద్ద అక్షరం వాడాలా లేక "ఆత్మ" "ఆ" అని చిన్న అక్షరమే వాడాలా అనే సాధారణమైన అనిశ్చయత నెలకొన్నది. NASB మరియు అనేక యితర తర్జుమాలలో "Spirit" అని ఉంటే, కొన్ని తర్జుమాలలోనైతే "spirit"అనే ఉంది (KJV; NEB; SEB). మనం అధ్యాయం 8కి సమీపమౌతున్నాం అందులో పౌలు పరిశుద్ధాత్మ పనిని నొక్కి చెప్పబోతున్నాడు. గనుక "Spirit" **(ఆత్మ)** అనేదాన్ని "spirit" (ఆత్మ) అనేదానికి బదులుగా ప్రాధాన్యత యివ్వవలసియుంటుంది.[25] పౌలు పరిశుద్ధాత్మను సూచిస్తున్నట్టయితే, సేవకు నూతన ఉద్దేశాన్ని అతడు నొక్కి చెప్పడం మాత్రమే గాక, గొప్ప సేవకొరకు నూతన సాధనాన్ని కూడ[26] ఎదురు చూస్తున్నట్టున్నాడు

(8:13, 26 చూడు).

పౌలు మనస్సులో పరిశుద్ధాత్మ ఉన్నా లేక మానవ ఆత్మయే ఉన్నా, తన మాటల ప్రాథమిక ధాటిలో వ్యత్యాసం అంతగా లేదు. "అక్షరానుసారమైన ప్రాచీన స్థితిలో" సేవ చేయడమంటే, ధర్మశాస్త్ర సంబంధమైన క్రియా నియమంలో నీతిమంతులుగా తీర్చ బడడం అని అర్థం. ధర్మశాస్త్రం క్రిందనున్న లక్ష్యం కట్టడలకును, విధులకును లోబడి ఆ నియమాన్ని పరిపూర్ణంగా జరిగించడం – మానవ అసాధ్యం. "ఆత్మానుసారమైన నూతన స్థితి" ఆనందంతో దేవుని చిత్తాన్ని జరిగించడం – కృపా/విశ్వాస నియమం క్రింద నీతిమంతులముగా తీర్చబడ్డామని ఎరగడంతో అది వస్తుంది. మనం యింకా సేవ చేస్తాం; దేవుడు ఆజ్ఞాపించిన దానిని మన హృదయపూర్వకంగా చేయ ప్రయాస పడతాం – అయితే యిప్పుడు మనం ప్రేమనుబట్టి చేస్తాం, భయాన్ని బట్టి కాదు.

ఈ పాఠంలో నేను వర్తింపజేయ తలచుకున్నది – యేసుతో మనకున్న వివాహ బంధం. ఈ వివాహ బంధం ఏర్పరచబడిన నియమావళికి లోబడడానికి సంబంధించింది కాదు. ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు ప్రేమించుకొంటూ, ఒకరినొకరు సంతోషపరచుకో ప్రయత్నించడానికి సంబంధించినది. దేవుడు వారికి నియమించిన పాత్రలను నిర్వహించడంలో సంతోషపడని కొద్దిమంది వివాహపు జంటలను నేనెరుగుదును. "బైబిలు అది బోధిస్తున్నందువలన మాకు యిక గత్యంతరం లేదు" అని సణగిన సంగతులను నేను విన్నాను. క్రీస్తు నూతన నిబంధనచే మీద పెట్టబడిన నియమావళితో సంతోషం లేకుండ కన్పించే ఎక్కువ మంది క్రైస్తవులను నేనెరుగుదును. "మేము వీటిని జరిగించాలి ఎందుకంటే దేవుడు వాటిని ఆజ్ఞాపించాడు అన్నట్టు వారి స్వభావముంటుంది."

క్రీస్తు పెండ్లి కుమార్తెలో భాగమైయున్న మనము "చేయాలి" అనే దానినుండి "చేయ గోరడానికి" కదలాలి. అధికారం చెలామణి చేసే ఆదేశాలకు సణుగుతూ లోబడే అణచబడిన స్థితినుండి, ప్రేమగల భర్త యొక్క కోర్కెలను ఆనందంగా నెరవేర్చుతూ ఉన్నత స్థితికి కదలిపోవాలి. "ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము" అని యోహాను అన్నాడు (1 యోహాను 4:19; KJV). D. Stuart Briscoe యిలా రాశాడు,

> క్రీస్తుతో వివాహమనేది ప్రేమ బాంధవ్యమైయుంది, అది యిష్టపూర్వకంగా లొంగి సంతోషంగా లోబడుతుంది. పౌలుచే వర్ణింపబడిన "అక్షరానుసారమైన ప్రాచీన స్థితి," స్వభావము అనేది తరచుగా నిరుత్సాహమైన గాయపడినట్టు బాధపడునదైయుంది, తరువాతది "ఆత్మానుసారమైన నవీన స్వభావము" స్వచ్ఛమైనది, సహజమైనదియు నైయుంది.[27]

## ముగింపు

మనం ముగిస్తుండగా, నేను మూడు సత్యాలను ఎత్తి చూపగోరుతున్నాను. మొదట, ఆత్మసంబంధంగా మాట్లాడితే, నీవు ఒకరితో, ఒక దానితో పెండ్లాడినట్టుంటుంది. భౌతికంగాను, చట్టపరంగాను, నీవు వివాహం చేయబడవచ్చు, చేయబడకపోవచ్చు,

కాని ఆత్మ సంబంధమైన పరిధిలో అది నిజం కాదు. నీవు క్రీస్తుతో పెండ్లి చేయబడ కుండ ఉంటే, నీవు ఎవరితోనైనా వివాహం చేయబడియుండాలి. నీ "భర్త" మనుష్యుడు కల్పించిన మత విధానమైయుండాలి, నీ సొంత స్వార్థమైన వాంఛలైనా అయ్యుండాలి లేక యింకేమైనా – క్రీస్తుకు కాక నీవు మరొకదానికి వివాహం చేయబడియుండాలి.

రెండవది, నిజమైన, స్థిరమైన ఆనందం నీవు క్రీస్తుతో వివాహం చేయబడితే మాత్రమే కలుగుతుంది. ముందుగనే గుర్తించినట్టు, సంఘము క్రీస్తు పెండ్లి కుమార్తెయైయుంది; యేసు రక్తముచేత రక్షింపబడిన జనమే సంఘం (ఎఫెసీయులకు 5:23, 25; అపొస్తలుల కార్యములు 20:28). ఆయన చిత్తానికి లోబడునట్లు నీ విశ్వాసము నిన్ను నడిపించి నప్పుడు, నీవు క్రీస్తు రక్తముచేత రక్షింపబడ్డావు (రోమా 6:3, 4, 17, 18). ఆ సమయంలో, దేవుడు నిన్ను సంఘంతో చేర్చుతాడు (అపొస్తలుల కార్యములు 2:36–38, 41, 47; KJV; 1 కొరింథీయులకు 12:13 చూడు); నీవు క్రీస్తు పెండ్లి కుమార్తెలో భాగమౌతావు. బాప్తిస్మం పొందడంవలన నీ విశ్వాసాన్ని నీవు వ్యక్తపరచకున్నట్టయితే, అది వెంటనే చేయుమని నేను నిన్ను ప్రోత్సహించుతున్నాను.

మూడవది (యిది ఈ పాఠంలో – ముఖ్యంగా నొక్కి చెప్పింది), నీవు క్రీస్తుతో పెండ్లి చేయబడినట్టయితే, నీవు ఆలాగు ప్రవర్తించవలసియుంటుంది. నేను తొలిగా వివాహం చేసికొన్నప్పుడు ("పరిపక్వమైన" 19 సంవత్సరాల వయస్సులో) వివాహమంటే తేటగాని భావం నాకుండేది. పెండ్లి చేయబడడమంటే ఏమో నేర్చుకొనడానికి 50 సంవత్సరములు గడిపాను. (నా భార్య ఆ సంగతి చెప్తుతుంది) నేను యింకా నేర్చుకోవలసింది ఎంతో ఉంది. ఒకవేళ నీవు క్రైస్తవుడుగా క్రొత్తగా పెండ్లి చేసికొన్నవాడవై ఉండవచ్చు. ఆలాగైతే, ఈ పాఠంలో ప్రధాన ఉద్దేశం – ఈ నూతన బాంధవ్యంలో ఏమి పెనవేయబడిందో నీవు గ్రహించడానికి సహాయపడాలి. నీవు క్రీస్తు పెండ్లి కుమార్తెలో భాగమని గుర్తించాలి. నీవు ఈ క్రింది లక్షణాలను పెంపొందించుకొనవలసియుంది:

- అప్పగించుకో.
- నమ్మకముగా ఉండు.
- ఫలభరితముగా ఉండు.
- సహకారివైయుండు.
- ప్రేమ కలిగియుండు.

పై ప్రయోగాలు ప్రస్తుతం క్రీస్తుతో నీకున్న సంబంధాన్ని వ్యక్తపరచుతుందా లేక ఆ బాంధవ్యంలో లోపమేదైనా ఉందా? పశ్చాత్తాపంతో నీవు ప్రభువునొద్దకు తిరిగి రావలసిన అవసరం నీకు ఉండవచ్చు (అపొస్తలుల కార్యములు 8:22). ఆయన నిన్ను యింకా ప్రేమిస్తున్నాడు నీవు తిరిగి రావాలని ఆయన కోరుతున్నాడు – నీవు కేవలం నీ గర్వాన్ని వదిలిపెట్టితే. నీవు ప్రభువునొద్దకు తిరిగి రావలసిన అవసరముంటే, అది నేడే ఎందుకు చేయవు?

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

పురాతనపు వ్యాఖ్యానకర్తలు రోమా 7:1-6 రూపకాలంకారంగా ఎంచి ప్రతి వివరము "సరిపోయేలా" చూచారు, కాని ఈ లేఖన భాగం రూపకాలంకారం కాదు; అది విస్తరింప జేయబడిన సాదృశ్యమైయుంది. ఈ పాఠంలో, చిత్రాన్ని హద్దులు దాటి ఒత్తడానికి వ్యతిరేకంగా నేను హెచ్చరించాను. నేను నా సొంత సూచనను అతిక్రమించినట్టు తలంచవచ్చు. నేను చేసిన ప్రతి పోలికయు న్యాయమేనని నేను నమ్ముతున్నాను. అవి అవునో కాదో నీవు తీర్మానించుకోవాలి. ప్రార్థనాపూర్వకంగాను, శ్రద్ధగాను పఠించి ఆ తరువాత ప్రసంగించు లేక ఉపదేశించు.

---

సూచనలు

[1]J. D. Thomas, *Romans*, The Living Word series (Austin, Tex.: Sweet Publishing Co., 1965), 48. [2]నీవున్న నాగరికతలో యిది నిజమైతే, నీ శ్రోతలకు సరియైన ఉదాహరణను ఉపయోగించు. [3]Larry Deason, *"The Righteousness of God": An In-depth Study of Romans*, rev. (Clifton Park, N.Y.: Life Communications, 1989), 182. [4]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World*, The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 193. [5]ఏఐలోని చదువరులకు Lee Harvey Oswald, President John F. Kennedyను హతమార్చినవాని ఉదాహరణ సరిపోతుంది. [6]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 55. [7]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 271-72, n. 10. [8]మానవ తార్కిక సూత్రాలను పాటించనందున పౌలు యొక్క తర్కమును ప్రశ్నించ కొంతమంది ప్రయత్నించారు. దైవ ప్రేరేపితం కానివారు దైవ ప్రేరేపణవలన రాసిన పౌలును ప్రశ్నించుట ఎంత విడ్డూరం. [9]తన భర్త చచ్చినప్పుడు భార్య "భార్యగా చనిపోతుంది" అని సూచిస్తూ కొందరు అలంకారములోని మార్పును తొలగించారు. మరో మాటలో చెప్పాలంటే ఆమె యింకా స్త్రీయే కాని ఏ మాత్రం భార్య కాదు. [10]Morris, 273.

[11]William Barclay, *The Letter to the Romans*, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 93. [12]Adapted from Stott, 195; D. Martyn Lloyd-Jones, *Romans: The Law: Its Function and Limits* (7:1-8:4) (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1973), 51-52. [13]రోమా 7:1-6ను కొందరు వేరుచేసి విడాకులకు లేఖనానుసారమైన హేతువు లేదని వారంటారు, కాని వ్యాఖ్యానించే ఒక సాధారణ సూత్రమేమంటే, ఒక అంశం మీద బైబిలు మాట్లాడే దానంతటిని ఆలోచించాలి. [14]Vine, 87. [15]Stott, 195. [16]John MacArthur, *Romans 1-8*, The MacArthur New Testament Commentary (Chicago: Moody Press, 1991), 362. [17]రోమా పుస్తకం 1లో "దోషము ఆరోపింపబడినట్టుగా (1:18-25)" అనే పాఠంలో 1:13పై కామెంట్లు చూడు. [18]MacArthur, 364. [19]నీ శ్రోతలు క్రీస్తును సేవించే ప్రత్యేకమైన మార్గాల్లో వర్తింపజేయి. [20]Stott, 196.

[21]Douglas J. Moo, *Romans*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 221. [22]ఈ తారతమ్యం Stott, 196లో చర్చింపబడింది. [23]రోమా 2:29పై కామెంట్లు, రోమా పుస్తకం 1లో "నిజమైన యూదుడా దయచేసి లేచి నిలబడతావా? (2:17-29)" అనే పాఠంలో చూడు. [24]Thomas, 50. [25]గ్రీకులో "ఆత్మ" అనే పదమునకు ముందు నిర్దిష్టోపపదం లేనందున కొందరు యిలా వాదించారు. అక్షరార్థంగా "నూతనపరచబడిన ఆత్మ." [26]Stott, 197. [27]D. Stuart Briscoe, *Mastering the New Testament: Romans*, The Communicators's Commentary Series (Dallas: Word Publishing, 1982), 144.

## రోమా పత్రిక అవుట్‌లైన్

పరిచయం (1:1–17)

- I. సిద్ధాంతపరమైనవి (1:18–8:39)
  - A. నేరారోపణ (1:18–3:20)
    1. అన్యజనులు
    2. యూదులు
  - B. నీతిమంతులుగా తీర్చబడడం (3:21–5:21)
  - C. పరిశుద్ధపరచబడడం (6:1–7:25)
  - D. మహిమపరచబడడం (8:1–39)

- II. అభ్యాస సంబంధమైనవి (9:1–15:13)
  - A. వివరణ (9:1–11:36)
    1. ఇశ్రాయేలుతో చేయబడిన వాగ్దానాలతో విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడడమనేది సమాధానపరచబడింది
    2. విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడడం దేవుని విశ్వాస్యతతో సమాధానపరచబడింది
  - B. వర్తింపు (12:1–15:13).

ముగింపు (15:14–16:27)